గానమాధురి.

శ్రీ యుక్తిని లక్ష్మినరసి హాంబాను.

నూరపనేని రామగోపాలరావు.



ఆంధ్ర గ్రంథ ప్రచురణాలయము
వారిచే ప్రకటింప బడినది.

PRINTED AT
SATYASADHANI PRINTING WORKS.
1927

పీఠిక.

ఈ జంటకవులు మావాళ్ళు! మావాళ్లంటే మాశిష్యులు. శిష్యులంటే హూణభాషలో శిష్యులుగాని కవిత్వంలోగాదు. ఎన్నాళ్లనుంచో వీళ్ళిద్దరూ కవిత్వం వ్రాస్తున్నారనిన్నీ "ఉద్యోగం పురుషలక్షణం" "ఉచ్చుల్లేరా యెలుకలబడ్డాం" అన్నట్టిగోష్ఠుల్లో ఉనుపోనివాడికల్లా కవిత్వమే ఉద్యోగం; అట్టాచేసేను లున్నాయికదా, దేన్నిస్తేదాన్ని గుమ్మవేసి పారవేస్తా [illegible]న్నాంకూడా ఆటకలలో చేరింపకాపోలు, అనుకొని వీండ్లెత్తి [illegible] కవిత్వం కానండిఅనివస్తే యిష్టంటుకాదు యింకారాయండి అని దాటేస్తూవచ్చాం. ఇప్పుడు వీళ్లు చొప్పిత్తించిన పుస్తకం చూచేసరికి "అరెరే పాపం. ఎంతపొరపడ్డాం. మావాళ్ళు బుద్ధిమంతులే" అని తోచింది. తోచిందికాని వీళ్లిప్పుడు చేసేపని కొంచమాలోచన తక్కువేమో అని అనుమానము. వీళ్ళు మనల్ని పీఠిక వ్రాయమనడంకంటె మరొక ఆలోచనతక్కువపనిలేదు. మొదట వ్రాయడానికి మనకు తెలిసిందేమిలేదు. అవతల యేమైనా కొంచెం తెలిసినా కీరగోల మనగోల లగించదు. మన వ్యవహార మెంతసేపటికి పెద్దపెద్దఊహలు మంచిమంచి మాటలు సర్వనిర్బంధం చేసే సమాసాలు వాటిమీద పోరాటాలు,

I

గ్లన్నడుస్తుంది. ఈ వ్యవహారం క్రొత్తది. నవీనకవిత్వమూ, రెనేసన్సు కవి త్వమూ భావకవిత్వమూ—మనకామాటలేరావు—వాటిమీదే నడుస్తుంది. భావకవిత్వమంటే భావకవిత్వంకానిదేదా, నన్నయతిక్కనాది కవులది భావకవిత్వంకాదాయని మనసందేహం. బహుశా కేవలము భావప్రధాన మైనదని భావసౌకర్యముకోస మవసరమైతే పూర్వనియమాలను పాటించ కుండా గంతులేస్తుందని కాబోలు? మునుపటివారుకూడా అక్కడక్కడ అవసరమైతే నియమాలను గీతొక్కి నడిచారుకదాయని అందుపైశంక కలుగుతూంటుంది. అయితే యెంతదిగత్రొక్కినా దారినిపట్టుకొనే దేవు ళ్ళాడేవాళ్లని పూర్వపక్షము చేసుకుంటూవుంటాం. చివరకు "ఈఘోష మనకెందుకు, మనకర్థంకాని విషయంలో వాగ్వాదాలెందుకు, దేశంలోకి యెన్నికొత్త విషయాలొచ్చాయి, మన చిన్నతనంలో మోటారుకార్లు యెరియోప్లేనులు మనమెరుగున్నామా? అట్లాగే యీ క[illegible]ంకూడా యెక్క డ్నుంచైనా దిగిందేమో" అని సరిపుచ్చు[illegible]గాకుండా ఆంధ్ర భారతికి గతిక్రమ మేర్పరచడానికి వీరువారు యెవరు, పూర్వకవుల పోషణలో వున్నంతవరకు "అమ్మా యిట్లావుండు అట్లావుండు, అత్తింట్లో యిట్లావుండాలి అట్లావుండాలి" అని బుద్ధులు నేర్చుకొని యిప్పుడు పెద్దదై గడితేరి, యిష్టమువచ్చిన అలంకారాలు దుస్తులు ధరించి తిరుగుతూంది. దానిలో తప్పేమి? అంతమాత్రానికే చెడిపోయిందంటారా, లోకంలో యెందరిష్టమువచ్చిన స్వరూపాలు ధరించలేదు అది మనకు రుచించకపోయినంత మాత్రంతో మునిగిపోయిందాఅని కూడా సరిపెట్టు కుంటాం. కాని భగవంతుడా యిప్పుడు వ్రాసే మహారాజులు కొంచెం

చదువుకుంటే బాగుండునే, శాస్త్రవ్యాకరణం కొంత గ్రంథావలోకనం చేస్తే బాగుండునే, ఆంధ్రభాషాతత్వము నాకింత నేరిగి ప్రయోగిస్తే బాగుండునే, ఆంగ్లేయాచార సంప్రదాయసిద్ధములగు ప్రయోగాదుల బహిష్కరిస్తే బాగుండునే, వీటితో మనవాళ్లతో బాటు మనభాషకూడ జాతీయనైర్మల్యతను పోగొట్టుకుంటుందేమో యని భయపడుతూవుంటాం. అయితే ఆంగ్లేయ భాషావిదులు తోచిందిరాయడం, ఎప్పుడు తోచిం దట్లాలోస్తే అట్లారాయడం కవిత్వమన్నారుకదా, వీరికి బహుశా వారు గురువులు కాబోలు, వారి ఊహాలకు వీరు పై ఊహాలుచేసి తోచేవ్రా హ ఒకపాదంలో పాతికయ్యేవరకు సాగిపోతే అక్కడికాగితే ఆపారు గాక, ఇంతమాత్రంతో వీళ్లని గాదనడమెట్లాయని మళ్లీ సమాధానం చెప్పు కుంటాం. చిట్టచివరకు ఆంధ్రభాష కనాథత్వము రాబట్టి యీగోలంతా జరుగుతూంది, కృష్ణరాయలంటి వాళ్ళున్నా ఈకాలంలో వాళ్లమాటలు సా గేవుస్తా[illegible] స్వేచ్ఛ స్వాతంత్ర్యము అనే రెండు ఊతపదాలు దొరకా యి, ఎందుకూరికే[illegible]నుగులాట ఈవ్రాసేవన్ని నిల్చిచస్తాయా ఇందులో ఏరెండేమూడో తప్ప మిగిలిందంతా బుట్టదాఖలే, యీదారిని నడిచి నడిచి చివరకెక్కడో గోడ్డు యెక్కకపోతుందాయని మనస్సుకు బుద్ధిచెప్పుకొని ఊరుకున్నాము.

కేవల మశక్తతచేత అంటే, మనకు చేతగానిపనిలో మనము ప్రవేశిం చడమెందుకు అనే భయముతో, మూలబడివుంటే మాశిష్యులిద్దరు ముంగి టికొచ్చారు. ఈపీఠిక మీరువ్రాయాలి వ్రాయండి మీకిష్టంలేకపోతే ఇష్టములేదని వ్రాయండి. మాదంతె బూతనితోస్తే అట్లాగేరాయండి

అంటే మనఆశీర్వచనముకోరి వీళ్ళు గోలపడుతున్నారు కాబోలు, ఆశీర్వదించవలసినవిధి గురుప్రకుందిగదా, అని ఉపక్రమించాం. ఉపక్రమిస్తే ఏభాషను వ్రాద్దామని అనుకొని, వ్యవహారిక భాషనైతే అందరికితెలుస్తుంది గ్రాంధికభాషైతే కొందరికేగదా తెలిసేది, దాని పరిచయమున్న వారికి మనం వ్రాసేదేమిటిఅని ఈశైలి యవలంబించాం. అవలంబించి మనస్సును పట్టుకోలేక భావకవిత్వాన్నిగురించి వున్నదున్నట్లు పైనచెప్పాం. ఇక వీళ్లవిషయం చెప్పవలసియున్నది. మనస్సాక్షి తోచినట్లు చెప్పదలచుకున్నాం.

వీరిద్దరు బుద్ధిమంతులని యిదివరకే చెప్పియున్నాం. వీళ్ళకుకవులకుండవలసిన లక్షణాలు కొన్ని గట్టిగాపట్టుబడ్డాయి. వీళ్లకు "తెల్లనివన్ని పాలు నల్లనివన్ని నీళ్ళు". అవినాయకత్వం ఏదైనా నేర్చుకోవడానికి తగిన గుణమే. దానికితోడు వీరికి చిన్నపెద్దలయెడ భక్తిశ్రద్ధలె[illegible]న. అందువలన చెప్పేవాడుంటే చక్కగా నేర్చుకుంటారు. [illegible]ర్చుకోవడంకూడా చిన్నన్న చెప్పిందివేదమని, మాశ్రాళ్లో తెల్లకాకిపుట్టించంటే తలవూచేవాళ్ళు కారు. నిజానిజములు తెలుసుకోవడానికి తెగవాదించే స్వభావం గలవాళ్ళు. అన్నిటికన్న వీళ్లకు ప్రకృతిశోభ అంటే మహాయిష్టం. పొద్దుగూకేవేళ్ల హిందూహైస్కూలు కాంపౌండులో యిసుకమీద పండుకొని యేమిటో గోలపడుతూవుంటారు. ఈవున్నగుణాలు వృద్ధిచేసుకొని త్వరలో గడితేరుదురు గాక యని దీవిస్తున్నాం.

ఇక వీరికవిత్వం విషయంలో మేము విశేషించి వ్రాయదలచుకోలేదు. స్తోత్రించేస్తే చెడిపోతారనిభయం. పిల్లకాయలు చెడడానికి

స్తోత్రపాఠమే ఘూంకారాగము. వీరి తొలిపూతలలో ముదిరిన మొగ్గను చేపట్టి చూస్తే వీరి పరిస్థితి రక్తసాముద్ర్యాలు భవిష్యత్పక్షి సామీప్యసూచనాలు తెలుస్తాయి.

"చిగురు పూతలు వలపులు చిందునాట
ఆత్మలీరెండు సౌభ్రసఖ్యము ఘటించు"

దీని అర్థమేమిటో చదువరులు మననం చేసుకుంటే తెలుస్తుంది. భావం చాలా ప్రౌఢంగావుంది. వీరి భాగ్యరేఖచేత భావకూడా అనువుగా కూరింది. దానిలో అంటే ఆచిగురు పూతలలో స్ఫురించే అన్యోన్యం వీరికి శాశ్వతంగా నడిచేటట్లు భగవంతుడు కటాక్షించుగాక! ఇక వీరి గమ్యస్థానమేదో యేదారిని దానిని చేరదలచుకున్నారో అనుకోకుండా వీరే చెప్పుకున్నారు

"సుడులువెట్టెడు భావాలువెదలగ్రక్కి
శాన్యకంఠాన నాసముత్సాహగీతి
నీదరికి నాదరికిని విన్పించువేళ
నన్ను జూచును లోకంబు నిన్ను జూచు"

బంధన్ను తెగలడితే పీడాబోయిందిగాని దీనితో వీరిగంధి బయటపడ్డది. ఇదికూడా కొంచెం మనస్సులో త్రిప్పిచూడండి. వీరికి కొంత వేదాంతముంది. అది సర్వాంగీకారమైందేగాని భేదాలు పాటించేదికాదు కాలానుగుణ్యంగావుంది.

"పులుగునై గాలిపటమునై పోయిపోయి
నీలమేఘంపు తరగల దేలియాడి
శూన్యతలమున నైక్యమై సురిగిపోయి
కలసిపోవుదు నీ నిరాకారమందు"

పరిపూర్ణాద్వైత సిద్ధిక పాటుపడుతూంది. ఈవేదాంతానికి తగ్గట్టు దేశభక్తికూడా అపరిమితంగా ఉన్నట్టు వీరు "ఆంధ్రుడా" అను శీర్షికతో వ్రాసిన "గేయాలు" చూస్తే తెలుస్తుంది. మొత్తానికి కొంతకృషి చేస్తే వీరికవిత్వం మొదటి రకాన్ని తప్పక అందుకుంటుందని అనుకుంటాం.

యిప్పటికే మాపత్రిక గంపతోడుగైంది. వీళ్లకొకమాట చెప్పి విరమిస్తాం. మనమేదాం తొక్కినా యిదివరకున్న దార్లు [illegible]సివుండడం మంచిది. ఎందుకంటే మనకెప్పుడు అవసరమైతే అ[illegible]ను వాటినిట్టుకోవచ్చు. వీళ్ళు తగువైన గ్రంథాలు బాగా చదవాలి. సంస్కృతం కూడా చక్కగా జూచారా వీరు జయించారన్నమాటే. బుద్ధిమంతులు కాబట్టి వీళ్ళు నామాట తప్పక వింటారని నానమ్మకం. వీళ్లకు కవితాయశస్సు చేకూరుగాక, జయమగుగాక యని దీవిస్తున్నాం.

వారణాసి శ్రీనివాసరావు,
హెడ్‌మాస్టరు,
హిందూహైస్కూలు.

బందరు,
12—7—27.

తొలిపూత

శ్రీ ముత్తేవి లక్ష్మీ నరసింహదాసు.

సూరపనేని రామ గోపాలరావు.

చివురు పూతలు వలపులు చిందుచోట
నాత్మ లీరెండు నెఱపు సఖ్యము ఫలించు.

౧

నేను

సృష్టివైచిత్ర్యమెల్ల నాస్మృతిపథాన
పరువులిడుచుండు నిచ్చలు, కఱవుదీర
జూచి, చోద్యమ్ము కలుగుచో జొక్కిపోదు,
తప్పిపోడకట్టు నెడల సంతాప పడుదు.

కనని దృశ్యమ్ములెన్నొ, దృక్పథమునందు
సృష్టి యొనరించి, వాని వీక్షించువేళ,
పంచభూతాలతోఁగల బంధములను,
త్రెంచివైచుక నాయాత్మతిరుగ స్వేచ్ఛ.

*   *

హృదయపథమున చీకటి కుదురుకొనియె,
కానగా రాదు దేవ! మార్గమ్మదేమొ,
మిణుకుమనిచుక్క యొకటేని మెఱువబోదు;
కారు మేఘాలగనమొ, క్రొక్కారు మెఱుపు.

చించినాడవు హృదిని, యోజింపకుండ
తెరలమాటున నేమి చిత్రించెదోయి?
భగ్నశకలమ్ములందు నాభాగ్యరేఖ
కలదు; వెదకుము; చూచి సంస్కారమిడుము.

చేతమునికోల మురువుగా జేర్చిబట్టి
యడవి దిరుగుచు, లోక కళ్యాణ
బాడ, మ్రాన్పడి గోపికావ్రజము, యోగ
చింతనామృత రసము రుచించునటుల,
హాయనొసగుము నావ్యథ లాఱిపోవు.

భావ మధురమ్ము, నీదు తత్వమ్ము నాటి
అసలెండిన నాహృదయమ్మునందు,
పోయుమా జీవకళల, నాపొంగులాని
పాడుకొందును, సృష్టి విభ్రమ పదమ్ము

శంపాలత

అతివిశాలము గగనశయ్యాతలాన
కంటకిత యామినీ గాఢ గర్భమందు,
బడలికలువాయుకూర్కుల బవ్వళించి,
చీకటులవెంచు మేఘుని వాకిళులను
నడల యొయ్యారముల ముద్దు నవ్వేదేల ?

నావిషాద భయద తరంగమ్ము లుబికి
దిక్తటమ్ములందాకి ప్రతిధ్వనించు
యామినీదే[illegible] స్వైర విహారవేళ;
నీవు మనసార నాకు గన్పింతువేని,
శిథిల హృదయాన యెండిన చివురుపాదు
కొనలుతీరును; నాకంటగురియు వలపు.

నీవు మనసార నాకు గన్పింతువేని
ప్రణయ సుందరి తీరైన వలువ దిద్ది,
భావిశుభదంపుటారతి బట్టినన్ను
నోరచూపుల సైగ నుఱ్ఱూతలూచు.

నీవు మనసారనాకు గన్పింతువేని,
విస్మృతుల నెన్నడో గిటువెట్టినట్టి
శుభదగీతిక వాయువీచులనుదేలి
యమృతవాహినిఁబోలె, శ్రావ్యము ధ్వనించు.

*   *

ఆశ యను జ్యోతివై విషాదాంధతమస
పుటములంజీల్చి నీవు నాముందు నిలువ,
అనుభవించెదు, నీపరిష్వంగ సుఖము;

*   *

మనకు గల్గిన హృదయ సంబాధమేమి?

*   *

చంచలము నీదుదృష్టి ప్రసారరేఖ,
నన్ను పులకలనింపి హాస్యమున నుగియ,
కంట బొడిచిన విశ్వమ్ము కానరాదు;
నీవ! చీకటులన్ ద్విగుణించుచుదియ!

వలపు మురిపెంపు నడకనన్నెలనునేర్చి
నన్నుగికురింపవేని యంతత్వమొసగి,
భగ్నకలమున చీలిన పలకనెక్కి
యీ నిశాంతము నెట్టులో యీదుకొందు

మృతివరింపు

“రెండు శిక్షలు విధియింతు, మృతియొ కాక
మానసికమైన వేదనొ, వీనిలోన
కోరుకొమ్మెందు” అనియెదే కోరుకొందు
క్షణము తడయుము నేను యోజనమొనర్తు.

దేహమస్వాస్థ్యమైనదో దేవ! నిన్ను
స్మృతి ముకురమందు నిలిపెద మృతివరింప
మురళి వాయించువాడ! కాముకుడవెంట
మది చలించిన నిన్నునే మఱతునోయి.

ఐహికాసక్తి చిత్తజబాధయున్న
లేదు నాయాత్మ యెచటి కేగియు జనించు?
అమల వేణునినాద గృహాంగణముల,
దేహమును వీడి నాయాత్మ తిరుగగలదు.

శిక్షలందున మృతియె నాకిష్టమోయి,
కృష్ణ! నాకర్మ ఫలము లడయించుకొనకు.

వియోగిని

[అస్తమించుచున్న సాంధ్యారుణరుచులలో తామర కన్ను మూసినది. తడ బడుచున్న గొంతుకలో ఆవేశగీతాలు పూరించుచూ పద్మినికి ప్రదక్షిణము చేసినది భ్రమరకన్య. ఆప్రకృతియొక్క సౌందర్యోపాసకుని నిశ్చల దృష్టిలో వెలువడినగీతాలు]

ఇచటి సంధ్యల నుపదేశ వృత్తిబూని,
తనదు గంభీర నిశ్శబ్దతా రహస్య
మీ సరస్సుకు దెల్పు ప్రకృతికి, హృదయ
దారణసమస్య, నీ యనుతాపగీతి.

కమ్మదనమ్ము తేనెగొనగా నవనీతపు [illegible]మ్మతేకు మొ
త్తమ్ముల మాతలన్, స్మృతిపథమ్మున గ్రమ్మినమత్తుచే, విచా
రమ్ము లెడందగెంటమి, విలాస విశృంఖలుడయ్యెభర్త; దో
షమ్ములు పెంచుపొద్దులిక సైపవు నీ యనురాగ దీధితుల్.

పొంచియుండెను నీదుచూపుల బెనంగి,
సమయ మగునెడ, సృష్టి సౌష్ఠవ మగాధ
గర్భకూపమునను నింపు కఠినతిమిర
మందునటియించి, గాలి యం దణగిపోవు
ధూమరేఖనువోలె, నీ దుఃఖగీతి.

గాలికెరటాల తాకున గరగి మాయు
సైకతాధ్వము పోలె, నిశ్చలఘనక్రూర
కర్తపథమును మూయు చీకటులరంగు,
కంట సూదులుగ్రుమ్మిన గతులునీకు,
భాసియెల్లను దుఃఖ ప్రపంచమయము.

పాలవంటి వయస్సు, నిష్కలసమాధి
శల్యశేషము గనునో, ఆశాప్రబోధ
భావనార్ద్రితయింక, నీ భగ్నహృదయ
శకలమేమానో? కాలకష్టముల జీవిక.

గౌతమి

కలతయెఱుగని వృద్ధ రక్తమ్మువోలె
పారుచున్నది, గౌతమీవాహిని యిది!
ముడుతవోయిన, యీకృశీభూతవిమల
నీలముఖము, సుఖస్వప్న నిద్రలెల్ల
కతలుపాడెడు కూన రాగాలు తీసి !
శీకరపుకంటి బిందువుల్ చిమ్ముకొనుచు,
నెగసిపడియెడు తరగల నేటువడిన,
శాంతి యూర్చు కవోష్ణ నిశ్వాసమొకటి.

* *

అమ్మ, గౌతమి! నీదుపూజ్యంపుగమన
మీహృదయ సుఖ ఝరుల పూరించుకొనుము,
నేనునీముందు కష్టాలువింపుకొనిన
బరువు బలిమిని, హృదయమ్ము విరిగి పడును.

* *

పారిన మధురము కృష్ణాప్రవాహమందు,
విడిచినాడవుతొలిసారి చేశెసెగల
పొగలుదేరెను నామనోంబువుల నెల్ల.

నేను విలయమ్మువలె భగ్నమాన్వితమ్ములైన,
నా విషాద పరిభ్రమణంపు రేల
చిక్కఁ జీకట్లవెఱపున చివుకుమనెను,
గాఢ హృదయమ్ము నెల్లనికలుపుకొందు
నమ్మ, గౌతమి! నీపవిత్రాంబువులను.

తరగ.

నావలెనె నీ యదృష్టరేఖావిభవము
కాలపున్ రేను మూతల గప్పనడఁయె.

ఎన్నడో మోహనాంకురము లెత్తిన జీవనమాధురీరుచుల్
సన్నవడెన్ వికస్వర విలాసము పొంగెను, నూత్న యౌవనా
భ్యున్నత భావపున్ చివురుపూతలకై, తడియారినట్టి యీ
కన్నులువిప్పి, భావిఫలకాంక్షల పెంచెద, నింగిజూచుచున్.

నేను.

తిరుగుడుల్ వను కాలంపు పరువులందు
నిశియె, పవలుకు పరిణామనియమమేని?
పలుకు వినరాని వేగాన పరువులిడెను
నీకు నిలకడ యెటులబ్బె?

తరగ

ఇట్టి యవిలంఘ్య కార్యప్రవృత్తి దాల్చి
విధులు మంచియో, చెడో, ప్రసవించు చుండు;

*　　　　　*

నిశను, పవలును పరిణామ నియమ మగును.

*　　　　　*

దగ్గరిలుచుండె భాద్రపదంపుగడువు.
నాడునురుగుల మురువున నవ్వుకొనుచు,
పొంగి యానందకల్లోలములను పొరలి,
సుడులువెట్టెడు భావాలు వెడలగ్రక్క,
శ్రావ్య కంఠాన నాసముత్సాహగీతి,
నీదరికి నాదరికిని విన్పించువేళ,
నన్నుజూచును లోకంబు; నిన్నుజూచు.

నవోదయము

వలపు వెలిమబ్బుకన్నె కౌగిళులమధ్య
నిర్మలాకాశవీధి వన్నెలు రచించు
పరిణయ సాగరోద్భూత నైర్మల్యరేఖ
వాఁడిచె తొలిదిక్కుమొగము సొంపులనుగురియ

అమృత కిరణాల సన్యమోహంబు రాసి
వీచికాకృతగాఢవాపీచయాన
ప్రకృతి మునుగగ వెలుగెత్తి భావగీతి
పాడుదును [illegible]వ! నీగృహప్రాంగణముల

పులుగునై గాలిపటమునై పోయి పోయి
నీలమేఘంపు తెరగల తేలియాడి
శూన్యతలమున నైక్యమై సురిగిపోయి
కలసిపోవుదు నీ నిరాకారమందు.

*   *

నేను నిదురింపలేను వెన్నెలలోన
నిప్పుగాఘ్పుల విసరెను నిండుపొద్దు
వేసవిని నాయెడంద తపించిపోవు
సంధతమసమ్మునందు నాయందు నేనె
విశ్వసింపక జడిసి కంపితుడనగుదు.

ఈ నిసర్గ శృంగార మీాక్షించి నాదు
హృదయ మానందవసధి నీదదు; శ్రమించు.

తీయదనమీాను చెఱకు పానీయములను
ఒఱవలౌకొండవాగుల చలువనీట
అఖిలుచేకూర్చు పూదేనియలనుగాని
నాకుగాదు నైదాఘ తృష్ణాపనయము
హాయి యనిపించు కృతక రసాయనములు.

విశ్వరమణీ బహూకృత వివిధరుచ్య
ఫలము లాకటిమంట నార్పంగ లేవు.

పాలుగారెడి లేత ధాన్యాలుగాని
కసటువోవని పసరుల కాయలేని
కావు భోజ్యాలు నట్టి పాకములుగాక.

"భావసుమము వాసించు యౌవనమునందు
నీమధుర సృష్టియెడల సంతృప్తిగనక
నైహిక సుఖోపలబ్ధి కాయాసపడుచు
మరలపొందగరాని జన్మము వ్యయింతె?
"ఓయి రసికుడ" రమ్ము రావోయినాదు
వలపు కౌగిటలో జత గలుపుకొనుము
మన మనోగతగూఢ మర్మములు వినిచి
తీయదేనియసోన నదింపవచ్చు
నను విలోకింపు" మని పిల్చినను వినక
ప్రకృతి సర్వస్వమునకు శాత్రవుడనైతి.

*   ※

నీదు మృదులంపు యౌవన నిర్మలాంబు
వులను నేదూకు నెడల సమ్మోదమంది
అలల చేతులనిటునటు కలియవెదకు
దేల! మునిగితి నీలోన నే లతాంగి.

తదియ చంద్రుడు

నాకు మూడవనాటనే నాగమింప
వలయు వలయంపు కొనలు రేకలనుగీర్చు
నేను వైశాల్యములను గుణించుచుండి
అట్టె కన్మూశ్రతు నాదు కార్యక్రమాన

నేనునాయంత నన్ను పూర్ణింపసలుపు
యత్నసాఫల్యములను నూహాప్రపంచ
మందు నిర్మించి యానంద మందుచుండ
కన్ను మెఱపించిపోవు నా గమ్యరేఖ.

లక్ష్యమెఱుగకయే కాగలాడు తనదు
జతకునై వేచియుండు నున్నతపదమ్ము
లనెడు నమ్మికతోడ తానై యతించి
ఫలము గనునట్లు, వలయ రేఖలనునింపి
పూర్ణిమారాత్రియందు సొంపులను గురియు
నాసొగసుజూడ నాకె యానంద మొదవు.

నా జన్మలు

ఈ దురూహ్యాపు జన్మవాహినుల కెల్ల
సంగమంబైన మానవ జన్మమందు,
నీదు కన్నులముందు నేనిలచినాను.

అవని నాలుగు మొగముల నధిగమించి
కరుణ రూపించినటుల సాక్షాత్కరించు,
నీప్రణవ రూపతేజంబు, నీమనంబు,
పుట్టుపుట్టువునను లెక్క పెట్టుచుందు.

"నీదు కరుణా నిరీక్షణాన్విత మహోచ్ఛ
నూతనానంద జీవితోపేతు డితడు
మనకుగల యాత్మసారూప్యమును గ్రహించి
శిల్పినై పుట్టి నేను సృష్టింతునిన్ను.

అమల సంధ్యల నీవు నీయంత, నాదు
వీనుగవనిల్చి యవ్యక్త వేణుగాన
మును బొనర్చెదు స్థితిలయమ్ములనుగూర్చి,
జిలిబి మురిపెంపు పలుకు రాచిలుక వోలె
మాఱుపాడెద నిన్ను పల్మారు నేను.

జీవమిడితివి— నీకు సంజీవిపోసి
ప్రాణదానమ్ము నిడి శిలాప్రతిమ వైన
నీదురుచులను కవిగ జన్మించివ్రాసి,
విశ్వముఖమున కేను విన్పించుచుందు.

కామనయులేని నాదు నిష్కల్మషంపు
తరుణ హృదయాన, నీదుముద్రను ధరించి,
కన్నులరమోడ్చి, మౌన యోగమునుదాల్చి
నీయనంతరూపము, తలపోయువేళ,
నేను నీవను భేదమ్ము కానగాదు.

ఉపదేశము

నిరతము నీలవర్ణు "నవనీత సమంబగు హృత్సుమంబు, దా
జారఁబడి దొంగిలించె"నని సోలిమొగంబటు ద్రిప్పిబేలవై
పలుమరు తర్జనంబు సలుపన్ ఫలమేమియు లేదు? నీహృదం
తరమృదులార్ద్ర భావరసతర్పిత నిర్మల ప్రేమచంద్రునిన్
తరచుగ గ్రమ్మునీరదము తానగు; చంద్రుడు ప్రేమరాశికిన్.

రాధ! శ్రీకృష్ణుబిలిచి యారామములను
రేవెలుంగులలో విహరింప బొమ్ము!
రవులు భావాలు వలపు వారాసిముంచి
యాడు లాడుము స్వేచ్ఛ శ్రీకృష్ణుగూడి

ఆంధ్రుడా!

౧

[ప్రాచీన ఆంధ్రదేశము.]

ఆంధ్రజననీ కరతలంబిత హారరోచులు ప్రిదిలెనిచ్చట
యిటపురాతన నృపయశస్సులు నురుగుగట్టినవి;

పాడువడు ఖిల్లాల పుట్టువు
పాడు కొనుచును తూర్పుకనుమలు
మోడు చిగురుచు పచ్చదనమున
గగురు పొడిచినవి;

రాతిరింబవళ్ళొక్క రీతిని
గౌతమీ కృష్ణాస్రవంతులు
పాత్రశాసన సత్యచరితము
కలువరించెడిని;

చలములేని స్వతంత్ర దీక్షను
నిలిచి యవనుల ప్రతిఘటించిన
తెలుగు నాదము లోరుగల్లున
నిలచి పోయినవి;

బాలచంద్రుని స్వచ్ఛపౌరుష
నాళరుధిరములందు, ఆంధ్రుల
శీలమును గుంటూరు నాటులు
ముంచి యెత్తినవి;

వసుమతికి బొలిమేర చూపున
విశదమగా, కళ్యాణ చిహ్నపు
పసుపుజెండా లెగురవైచెను
విజయనగరమ్ము;

ఊరులగొని వెన్నంటు తురకల
గురుల జిక్కుడు ఆంధ్రసభ్యత
గరువముసఁదా నిలుపు కొనియెను
తిమ్మరుసుమంత్రి;

హైందవుల కాదర్శరూపము
ఆంధ్ర జనవ్యక్తి స్వరూపము
కనులుమోడిచి పలువరింపుచు
కలలుగనరా! ఆంధ్రుడా!

౨

కవులు

తనవిలాసము, తనయుదారత, తానెయెరుగని ప్రకృతికొంగున
ప్రణయ మర్మము భావకవులై, ముడులువేశారు;

చిలుపలై నవమధువులూరెడు
పలుకు తేటలచిక్కదనముల
నొలుకు నుడికారంపు సొగసుల
పదము పాడారు;

వాడవాడల ప్రొద్దు పొడుపుల
పోడిమిని ననకమ్ము లేపుచు
నాడి, ననలకు శాంతిగీతము
లాలపించారు;

ఆ మహాకవిబ్రహ్మ స్రష్టులు,
స్మృతి యెరుంగని వాక్కీర్తులు
ఆంధ్రపదముల తీపి తేనెలు
చిలికి పాడర, ఆంధ్రుడా!

3

చిత్రకళ

చిత్రకళలో సృష్టిరూపము, చిదిపి దీపము పెట్టినారని
భావజగతిని ప్రౌఢకన్యలు పలుకు కొన్నారు;

కమ్మదనముల చిత్రరచనా
ధ్వమ్ములందున, సొగసు దనములు
గ్రుమ్మరించెను జీవ కళలను
పొందుపరచారు;

జలము నింగియు స్వర్గరాజ్యము
కలియదిరిగెను చిత్రకారుల
లలిత హృదయపుటూహలెల్లను
రూపమెత్తినవి;

కాలమెరుగని కళల విభవము
భ్రమలు గొలిపెను వారినేర్పులు,
ఆంధ్ర పదముల తీపితేనెలు
చిలికిపాడర, ఆంధ్రుడా!

౪

మతము

వర్ణనిర్ణయ ప్రథితధర్మపు వన్నెలొలికెను వేద ఋతువులు
యుగయుగాంతర మతవికాసము మలచుకొన్నారు;

యోగికప్రతిభా మహోత్తమ
రాగమూర్తులు, రాజఋషి శ్రీ
భాగమున నానంద రూపము
ప్రణవ మన్నారు;

పతిత సాంఘిక దుర్వ్యవస్థల
గతులకిట నాధ్యాత్మ భావన
సూత్రములు నింపిరి దివ్యపురుషులు
ముక్తి మార్గముల;

నాటిపూజ్య పవిత్రదినములు
ఆత్మనైక్యము గన్న హృదయము
ఆంధ్రపదముల తీపితేనెలు
చిలికి పాడర; ఆంధ్రుడా!

౫

వీరులు

హృదయ గర్వమునెత్తిచిమ్మెడుసృష్టిజననీ మధురదృష్టిని
వీరపురుషుల విజయ ఖడ్గము మెరసిపోయింది;

పచ్చినెత్తురు పిల్లకాల్వల
వెచ్చదనమున, కాతరులు తమ
మచ్చికరుగగ శౌర్య రక్తము
కాచుకున్నారు;

ఎఱుపుపండిన యుద్ధవాటిక
నొరసికొనియెడు వెలుగుచాలున
వెఱపుగొలిపెడు యుద్ధ ధర్మము
మొలక వేశారు;

పొంగు లెగసెడు వీరకృత్యము
పులకరించెడువారి కుశలత
ఆంధ్ర పదముల తీపి తేనెలు
చిలికి పాడర, ఆంధ్రుడా!

౬

తిరుగుచున్నది కాలచక్రము
కలుగనున్నది రాజయోగము

ఈవిలంబన మేటికోయీ!
యోజనల కాలమ్ముపుచ్చుట
వ్యర్థమోయీ ! వ్యర్థమోయీ !
వ్యర్థమోయీ ! ఆంధ్రుడా.

దృఢమనస్కుడవై యతించిన
సడలి పోదా దాస్యబంధము ?

రవులు కొనిన దహించు పూర్వుల
పావనములౌ బ్రహ్మ శక్తులు
చేవదరుగని నీయెడందను
జీర్ణమయి నాయి.

ఆంధ్రబీజము ఆంధ్రతేజము
ఆంధ్ర జనవ్యక్తి స్వరూపము
నేను నేనను మారుమోతలు
నిండు నీమదిని.

చుట్టు మూగుచు శాత్రవులునిను
బట్టుటకు నాగస్వరమ్ముల
కట్టు గట్టుచు పాడుదురునిను
నిదుర బుచ్చంగా.

కుబుసమును వీడుదువు లేరా!
కోడెత్రాచై విసముగ్రక్క్రన
నీయపూర్వ స్వతంత్ర తేజము
నిలచి దిక్కులనిండు లేరా!

ఈ విలంబన మేటికోయీ,
యోజనల కాలమ్ము పుచ్చుట
వ్యర్థమోయీ వ్యర్థమోయీ
వ్యర్థమోయీ ఆంధ్రుడా!

పరిణామము

అర కనులతోడ, ప్రకృతి మోహనవిలాస
నవ్యకాదంబినీస్నిగ్ధ దివ్యరూప
మునకు మోజించి సరళార్థములను గూర్చు
బాల్యహృదయాన నూత్న యౌవనము విరిసి
ప్రణయ వాహినీ డిండీర పటిమ మెఱయు.

తెలియని తనాన లేతవెన్నెలల మబ్బు
చీకటుల నీడలందున పోకవోలె
బండి ప్రేమకై దిక్కులు పారజూచు
భావముగ్ధ స్వరూపిణి ప్రకృతి కెల్ల
వలపుముద్దుల నిడును వెన్నెలలనవ్వు.

మనకు నవ్యక్తముగనె కామాదిశత్రు
వర్గమేలకో మిత్రితా భావములకు
సరళ హాసమ్ములోన విషంబు దాచి
కేలుగీలింపుచో పులకించి పోయి
వారి "మారణ యురుల"లోబడి పెనంగు
హృదయమున నిరాశావర్త మెగయువేళ
కమ్ర విజ్ఞాన గగనభాగమునదోచు
శిశిర శీకర నీరద శీతలంపు
గాలిపొరలకు భావాలు కౌగిలించును.

పగటిపూటల నాకటి బాధకోఱకు
హృదినియెడబాటుకాక జీర్ణించితిరుగు
పులుగుజంటలు మంచు వెన్నెలలలోన
గాఢ తమకాన మొగము మొగమ్ము చేర్చి
పరవశాలింగనమ్మున బడయునిద్ర.

మనకు తెలియక యీ సృష్టిమార్గమెల్ల
యెన్నినాళ్ళుగ తనకు తా నీ యనంత
సౌఖ్య పరిణామ జీవితాశ్వాసములను
నిశ్చలానందమున ప్రయాణించుకొనెనో ?
ఈ ప్రణయ ధారుణీచక్రము యీ విలాస
ప్రకృతి సర్వము శారదా స్వచ్ఛ కౌము
దీనభంబు కవాటముల్ తెరచుకొనియె
ద్వారపథమున కిటు యిరువైపులందు
పరిమళోద్యానవనములు భాస్కరాశ్మ
సౌధములును విద్యుద్ద్యుతి చలువరాల
తిన్నెలాశాసము జ్వలదీప్తి మెఱయు.

మనహృదయ గర్భ కూపమ్ములను గదల్చి
కువల యానందసీమల కొలత వేయు
ఆర్ద్రప్రణయమ్మునకు నిది ఆదికాన్క
అబల! అవి మనస్స్వేచ్ఛా విహారవనులు-

మృగశిర

రోహిణీదేవి క్రొగంటి రూకపీకు
ణముల కోర్వక తనదు ప్రాణమ్ము లవిసి
దహన మొనరించు పృథ్వి మార్తాండు డనుచు
పొరలు పీడనినును మబ్బు తెరల నడుమ
మృగశిరాకన్య ప్రియు నెదురేగి తెచ్చి
స్వీయప్రణయమ్ము మథియించి వెన్న బెట్టి
ఇరుకు కౌగిళ్ల నదిమిన కరగిపోయి
ముద్దుసోనల దోగుచు మురియునినుడు.

మృగశిరాంగన పోకడల్ జగతి వినగ
కేకి పురవిచ్చి దెలుపు సంగీత రవళి.

గానమాధురి

నరసింహదాసు

అంపమై నన్ను విధి కోయ రాలుచుండు
హృదయపుం బోడి పుటమువెట్టెదను కృష్ణ!

నా హృదయ రాజ్యమందున జ్ఞానకళిక
వెలుఁగఁజేసిన నారాణి వీనుగవకు.

నాడు—నేడు

కలదు మదీయ జీవిత ముఖమ్మున నొక్కొకనాడు మేనికిన్
పులకలు పుట్ట మోదమున ముప్పిరి వోవుచు గొంతునెత్తి ది
క్కులనిజగీతి కామధువు కోయిలనై వెలయించునాడు నే
డు, లయముసెందె మాధురి నుడుల్ పిస[illegible]రరుద్ధ కంఠుడన్.

జీవ మీశునిగూడి వసించురీతి
సఖియ! నడయాడి జీ[illegible] నేశ్వరుని [illegible]
ధవుని విడనాడిపోన నం[illegible]ధవుని [illegible]
నీరజంబున నిర్మ్లింగు [illegible] యమెు [illegible]

భ్రమ

నాఁడు పూర్ణిమ. యామినీనాథుఁడపుడు
చెలులతోఁ గూడి సంతోషజలధి యూఁగు.

జగము నీరవలక్ష్మిదా నగలుచూఁచి
ముగ్ధమైపోయె నొంటిమై మురియుచుండె.

తలపు లేమేమొ నడినడి మొలకలెత్త
గదలి నిలిచితి కాక గవాక్షముచెంత.

'నిర్మలంబైన ప్రేమచే నిండియున్న
కలికి వాల్చూపు మదిని ప్రాంజలిఘటించి
తనకు పాథేయమౌనని తలచి, యింతి
సూను డెక్కుచు కోర్కెమై చూరగొనియె'
ననెడు గీతిక మెల్లన నాలపించు
కంఠసుస్వర మధురిమ గరిమ గ్రోలి
మున్ను తావిన్న గౌరవంబును దలంచి

తలుపొకించుక ద్రోసి చూపులను బరపి
దీర్ఘ నిశ్వాస ధూమసందీప్తిచేత
కనులబొడమిన బాష్పాంబుకణమువలన
చేత శిరముంచి చింతించి మరలజూచి
చిత్త విశ్రాంతి లేమిక చింతగలిగ.

హృదయమందున నిలిచిన సుదతి సొగసు
ఫాల భాగంపు టద్దాన ప్రతిఫలించె
ప్రతిఫలించినరూపు నాప్రతిమవోలె
కానుపించిన కతము ప్రకారమేమొ!

రూపురేఖలు వయసును చూపుకోపు
నడలు జడయందమును జూడనన్నుబోలు
తాన నేనౌదునో లేక నేనె తానొ
యెఱుగజాలక తన్నూఁగి దరియు సరికి
కరముచేగొని ముద్దాడి కరుణనింపు
దృష్టిమాలలచే బహూకృతి యొసర్చె.

కారణంబేమొ? యెఱుగ మాకన్నుగవల
నీరునిండెను ప్రవహించె నిర్ఝరాంబు
కణము లల్లనజారి సాగరమువోలె
తెప్పపై మేము కూర్చుండి తేలుచుండ.

ప్రళయ కాలానిలంబులు ప్రబలె, దిశల
గ[illegible]లు[illegible]ముచు జీమూత గణమువలన
కన్ను గానమి నెడద ప్రక్కలుగ బగిలె
తెప్ప[illegible]లెను. సర్వేశ! దిక్కు నీవ!
మనసు [illegible]లుకంగలేని మర్త్యం బదేమొ!
[illegible]గ జూడమి కర్మమొక్కొ!
[illegible] విసనయ్యె, గుములుగూడి
పక్షిపిల్లలు కలకల పలుకఁ జొచ్చె
కుక్క[illegible]ములలోఁ బడి కునుకుచుండ
మెల[illegible]త్రి నామది కలతకెక్కె.

*   *

ఈ వియోగంపుదవలనా ఏడ్చు కంటి
నీరె ఆజ్యమ్మైయున ద్విగుణించుచుండె.
మెదడులోపల నెత్తురు కదలి కదలి
ఉడుకుచున్నది పొగలయి ఉబుకుకొరకు.

అదిగో! ఆవిరి బలమున కాగలేక
వ్రక్కలైన[illegible]నా మది, వరదలట్లు,
దొరలుచున్నవి రక్తబిందువులు, పొగలు;
అనుభవింపుడు మీ చేతి కందినన్ని.

*   *

*　　　　　　*

లలిత సుకుమార రక్తనాళములలోన
నీవు ప్రవహించినపుడు పన్నీరువలచె,
నాశరీరమ్ము, నాయాత్మ, నాయెడంద,
నావచస్సులు, నాచూపు, నాకు నేను.
క్షీర నీరములను విడిసేయు నెట్లు
హంసి; అటు విధి సేసిన యట్టిభేద
తానిరూఢికి తల యొగ్గినాను; మేని
చందనపు పూతరాలుచో చందనంపు
గుర్తులుండును; తొలితావి కురియదచట.
నేను నీలోన బింబించినాను మున్ను
నన్ను ప్రతిఫలింపవు నేడు; కన్నులలర
చూచుకోనీవు, అద్దమ్ము చోద్యముగను
విధియొకండట్టె వెనుకద్రిప్పిన విధాన.
రూపుకంటెను నాప్రతిరూపెవలతు
సుంతదయసూపకుండ వచింతువట వె?
పరుష హృదయుండనేను. ఈ బాధలెల్ల
ననుభవించెద కర్మహన్యమ్ములనుచు.

*　　　*　　　*

చిత్రకారుడనుగాను

భావవారాసిలోఁగల ప్రిబలనశాక్తి
కవుల గూరిచి పూదండ గట్టినాఁడ,
సౌఖ్యవార్నిధియలలలో సాగిపోవు
కొమ్మ! నిలువవదేమి? వాకొందు సుంత.

జారుకొప్పున సుమముల సర్దుకొంచు,
ముద్దుమొగమున తిలకంబు దిద్దుకొనుచు,
చికిలికన్నుల చిరునవ్వు చిపురులెత్త
దృక్పథమ్మున నిలుతువోయీ! సతంబు.

మనకుగల్గిన ప్రణయసంబంధ మునఁగ
హేయభోగానుభవముగా నెంచనేల ?
ననుచు చెవినూది తుచ్ఛదేహముత్యజించి
యాత్మలైక్యము జేసి నెన్నాఁడఁగలతొ?
తీర్చి దిద్దిన నాదు సదృష్టరేఖ
తుడిచి వైచెదునీదు వైదుష్యమేమి ?
అల్లిబిల్లిగ మల్లియ లల్లుకొనిన
పొదను దూతురు పూవులు పూయుకొరకు

ఎవరునీవని నన్నేల గవయుదంచు
సెలవివారంగనవ్వి పరిశ్నించువేళ,
పలుకు పలికిన నమృతంబు చిలుకకుండ
క్రేవగన్నుల సారించి గీటుబుత్తు.

సంజవేళల నీవునా సరసనుండ
చేయుచేతల ప్రతిమనై చింతసేతు;
'నేను నేనోయి నేనని, నీవుపలుక
కన్దెరచిచూతు నిజము తర్కంబుసేయ.

నేననురాగినై మనసునిచ్చులు నీపయి నిల్పియుంటచే
గానగ వత్తువెల్లపుడు కన్నులు గట్టినయట్టులంతతో
బోనియకుండ నాస బువుబోణిత్వదీయ మనోజ్ఞరూపమున్
మానసమందు నిల్పితిని మాయదు చిత్రపువేమిచిత్రమో॥

నీదురూపంబు వేవ్వేరు నిముసములను
నిలువ కూర్చుండ పాడాన నేలవ్రాయ
వివిధగతులను చిత్రించి వివిధతతుల
రుచుల దనియింప చిత్రికారుడనుగాను;

చిరతరమ్ముగ బెరిగిన స్నేహలతిక
లలముకొనియెను నన్ను ప్రాణాశవీడి
పొదను జిక్కియు గూయు కపోతమట్లు
నిలిచి కీర్తింతు నీపైని నిండుప్రేమ

స్మృతి

మించుతీవలు నభమున మెరసి కనులు
చిల్లులడజేయ నేను నీస్మృతి వెలుగున
లేగదూడలు తోకలలేవనెత్తి
గంతులిడునట్టులాడి సుఖమ్ముగందు.

కేకినై నేను పురివిచ్చి గీతికలను
పాడుకొందును నీదు దుర్భర వియోగ
జలద మెపుడేని గ్రమ్మ విషాదరవము
దిశలు ధ్వనియలేని నన్ను బధిరు నొనర్చు.

సూర్యచంద్రులు నీవయి చూచునప్పుడు
హృదయ నీరధి దుఃఖ నీరేజ పుటము
విచ్చియుండును చెలియ జీవితదినమ్ము
గడచు గాప్రుత చుట్టులే గడచుగాత.

తోటమాలి

వత్సరమ్ముగ బెరిగిన వలపుతీవ
పూచివాసించు; నాకు సమ్మోదమొదవు
ననెడు నాసల బెంచితి—ననునె దుంచ!
అన్న! కృష్ణయ్య! చేయెటు లాడెనోయి!

కనులు మూసినతోడనే కలలగూడ
నన్నె పూవును దాల్చి నాచిన్నితీవ
ముందు ప్రత్యక్షమౌను నాపుణ్యవశత
కలలనైనను జూచు భాగ్యమ్మగాక.

తేనెబిల్లిన విచ్చిన లేతపూవు
పుష్పములలోని కమ్మతావులు తనంత
మనసు నాఘ్రాణపథమున "మందభాగ్య!
సౌఖ్యమందగదో! నిముస"మ్మటంచు

తీవ, ననుజూడ మొలిచిన భావసమితి
పామువోలిక నటియింప భయముజెంది
కాయమెల్లెడ చెమ్మట గ్రమ్మెననగ

చివురుటాకులపై మంచు చినుకు లమర;

*　　　　　　　*

చినుకు లల్లన వర్షించి కనులమోడ్చి
ధైర్యమూనుము నన్నింక తలపకనియె.

*　　　　　　　*

తీవపూవుల జూచితి, తీయనైన
దర్శనామృత పానతన్మయత దవిలి,
మృతసుపుత్రుని బొడగని హృదయమలరి
సంతసాంబుధి నీదు సంసారినైతి.
ఐక్యమందగ తాను దృశ్యమ్ముతోడ
భావసంద్రాన పెద్ద తుపానువచ్చె
దుఃఖభరమున హృదయమ్ము తూగులాడ
లీలగాదోచె శ్రీకృష్ణు లీలలెల్ల.

తోయదము

హృదయసుక్షేత్రి దేవమాతృకను దనుపు
ప్రణయరసమును గురియు వర్షములు లేవు
తొలకరించుట దెప్పుడో! తోయదములు
దిశల దిగమ్రింగి ముసురుల దించు టెప్పుడో!

మొలకలెత్తిన యీ బీజములు తమంత
పెరిగి ఫలియింపలేవు తన్వీ! యొకింత
చలము విడనాడుమమ్మ! వర్షములనిమ్మ!
తోయదాంగన! గికురింప దోసగు, దోసగు.

స్మృతి వెలుంగుల వెదజల్లు మించుతీవ!
చంచలత్వము మాని నశించి పొమ్ము!
లోక సంతోషదాయి! కల్లోలపడుదు
చీకటులనించి నన్ను నశింపనిమ్ము.

నీలమేఘమ! చల్లని నీరు గురిసి
నిండు ప్రేమంబు దోలుకాడ నీవు నేను
కరము కరమున గీలించి కౌగలించి
హాయి నీదుదమమ్మ! ప్రత్యహము కృష్ణ
నమలభావ కవోష్ణ రక్తాంబువులను.

* *

తరలి రానెంతునోయి ! కైదండనిమ్ము.

పాంథుడా!

సంజకెంజాయ రుచులు పరిశాంతముగను
బఱపి కనువిందుగూర్చు భాస్వరుడు త్రుటిని
మునిగిపోవును పశ్చిమాంబుధిని; అటులె
బాల్యకాలమ్ము త్రుటిలోన పరుగులిడును.

జవ్వనతమస్సు నభమును సాంతముగను
మ్రింగివేయగ, లోలోన మిన్కుమనుచు
మెఱయు చుక్కలు కోరిక్కారు మెఱుపుగములు
భావితార్థము సూచించు కోవలను.

తిమిర బంధురమైన రాత్రినిచరించు
పాంథు డెటుజేరు కోరిన పట్టణమ్ము?
గుడ్డి వెలుగేని, మెఱుపులగుములుగాని
త్రోవ నస్పష్టముగ జూపి దోసగొనర్చు.

దారి తెలియదుతండ్రి! ఈతనికనుంత
"సాయ మొనరింపరమ్ము కృష్ణా"అటంచు
అడలుచున్నాడు కుత్తుక విడలునట్లు;
రాత్రి సమయింపరాదో, పరాత్పరుండ.

సురుచిరమ్మైన కాంతుల బఱపి దిశల
వెలుగః లీనుచు ప్రాభాతవేళదిరుగు
బాల భాస్కరు త్రోవజూపంగ బనుప,
తప్పుకానోపు నుపకృతి తలచుచేని.

పాంథుడా! కోర్కెతీవల పాదు ద్రివ్వి
పించనేటికి విధులు తప్పింపరావు;
పెనగులాడిన ప్రతికూల విధుల తోడ
ఫలిత మేముండునోయి! నిష్ఫలముగాక.

ఉదయ భాస్కరు కిరణ తోయదముకురియు
సోనలంద్రావు భాగ్య కుసుమముకొఱకు
చాతకము కోరునటుల, నసాధ్యమైన
ఆసలకు [illegible]ావునిడకయ్య మోసులెత్త.

ఈప్సితము

నేను వసియించుచున్న జగాన లేవు
భక్ష్య పానీయములు కుడువంగ ద్రావ
వాయు భక్షణజేసి జీవనము నడువ
దృఢ మనస్కుడనైన ప్రాప్తింప దదియు.

పాల సంద్రాన ప్రతంపు డోలనెక్కి
యూర్మి మాలిక లుయ్యాల లూపుచుండ
దరియుమా నన్ను నిన్ను ముద్దాడుదోయి,
కృష్ణ! దయనిమ్ము క్షుత్తువారించు ముద్దు.

మురళి నూదుచు శ్రీకృష్ణ! ముద్దులొలుక
ఆలపింపుము సృష్టి రహస్యగీతి
త్వన్మనోహరగాన ప్రవాహలహరి
తానమాడుదు, ద్రావుదు తనివిదీర.

చెంత గూర్చుండి వీవన చేతబూని
చిత్త చాంచల్యహేతి సంఛిన్నమైన
జ్ఞానదేవత నిద్ర మేల్కాంచుకొరకు
విసరుమా, కృష్ణ! మధుర జీవితసులబ్ధి.

*

కురూపి

కృష్ణసర్పమ్ము, విధిముట్ట మృతినిదప్పి
మాంత్రికుడనౌట నొక్కింత [illegible]
సర్పరాజమా! సత్కుల జాతనైన
గులము పేరొంద విసము గైకొ[illegible]మ్ము.

*

*

అంధుడు

నీవు చనినది మొదలు పూర్ణిమ [illegible]
గడచెనో యేమొ; కాలచక్రమ్ము [illegible]
నిలయమైనట్టి యమవసి నిలచెనో [illegible]
తెలియజాలను, కన్ను[illegible] తేలియు[illegible].

*

యోగి

ప్రణయవల్లిక రాల్చు పర్ణముల దినుచు
పూవప్రియాన యోగినై పూజచేసి
వనిత! నెలకొల్పికొంచు హృత్పద్మమందు,
ప్రణయ మెఱిగిన పరము సత్వరము దెలియు.

గుప్తధనము

ఇవియె గుప్త ధనమ్ములు, స్మృతిజలాన
తడిసి విడినవి బాణ సంతతులవోలె;
గుచ్చుకొన్నవి మొనలు హృత్కుహరమందు
పెరికి వేయను నాప్రాణభీతి వలన.

ఇవియె గుప్త ధనమ్ములు, చవుల దనుపు
కైత నూతులు ద్రవ్వగా గలుగు జలలు;
చిత్త చాంచల్య మొదవి మూర్ఛిల్లునన్ను
తడిపి రక్షించునవియ, భద్రమ్ముసేతు.

ఇవియె గుప్త ఘనమ్ములు, భవము బూది,
స్వర్ణమరిపించి చేయిని చాప నిష్క-
మై, మరుక్షణమ్ము మాయమై, జనాళి
దనిపి బాధించు విధుల తత్వమ్ము లివియ.

* *

హాయి నొంటిగ నొక్క సాయంతనమున
ప్రకృతి సుందరి కౌగింట బవ్వళించి,
షాడజొచ్ఛ్రుతి జగతివహ్వా యనంగ
తీవ్ర స్వరమున ప్రణయ గీతీరవమ్ము.
నిముస మాత్రము నేనుపన్నీటి లోని
సొగసు తావుల హరియించి సొంపు గురియు
రాగ రసమున దేల్చి లాలనము సేయ
నైహికమ్మును విడిచి నిత్యమ్ములైన
పర సుఖమ్మును డోలల క అవుదీర
నూగు లాడెను చిత్తమ్ము......
క్షణికమైనట్టి నాదు సౌఖ్యంపు కలను
ముంచి వైచెను హతవిధి! త్రుంచివైచె
నాసతీసలు. పెనగొన్న అనటితోడ;
విధి వశమ్ముయి యుండునే విశ్వమెల్ల.
హృదయ మంతయు కన్నీట నేడ్చివైచి
పొంగి పొరలెడు భావనాంబువులలోన
మున్గి దిరుగెడువేళ నా శ్రోత్రములను
వినువులేనంత పాడుచు విరహగీత
విషము నింపెదవేల? సవింపలేను.

*　　　　　　　*

మూక వీణారవమ్ములు ముద్దు లొలుక
చెవుల ధ్వనియించునట్లు వినృ్చదవదేల?
ప్రణయ సూత్రమ్ము జగతిని పాడరాదొ?
మృదుల మకరంద రసము సేవింపరాదొ?
విష్ణు పాదాబ్జముల జెంత పీవసలను
మలయపవనుని రావించి నిలుపరాదొ?

*　　　　　　　*

ఏమి వ్యాపారమిద్ది? నీ వెవరవోయి!
నిండు హృదయమ్ము కురియు కన్నీటిబొట్ల
నద్దుచుందువు నీవు నన్నాదరించి.

మోహిడు నోయితి నేను రాబోమ్మనెతి
నన్ను సేవించుచుండి పుణ్యమ్ముకొరకు
జీవకళికల నాలోనచిమ్మె దేల?

కరుణ రసమూర్తి వీవు సాక్షాన్మదీయ
చింతవోనాడ నిన్ను సృష్టించెనేమొ
దేవదేవుడు భక్తుని దీనుబ్రోవ
నమ్మువారల బ్రోచు ననంతుడెపుడు

కలకవారిన హృదయమ్ము కడిగివైచి
చెవిని నోరుంచి యేమేమొ చెప్పి చెప్పి
వేడి కన్నీటిబొట్ల స్రవింపనీక
హర్ష వార్నిధి కీడ్చెద నబ్జవదన.

దగ్ధత సెందియున్న నెడదన్ ఎపుడేనియు నేస్మరించుచో
దుగ్ధములట్లు పొంగెడు వధూవిరహాగ్నికి రక్తమెల్ల సు
స్నిగ్ధలై ము మనోజ్ఞముగ జిల్కుచునుండును ఆపకుండగ నో
ముగ్ధ! యనంతగీతికను. ముద్దుల తాళము మేళవించెదన్॥

శైలవాణి

అట్టులడియున్నవీ భూధరాగ్రములును
ఓసి జలదమ! కురియుగదోయి నీరు
గలగలని పారి యీ యెడారులనుదాటు
పాంథజనులను నీటితెప్పలను గడతు
అంబరమ్మున నింతింతలై తమంత
చిఱుతమబ్బులుకూడి చేసినవి నిన్ను
జలద కన్యక! నిన్‌జూచి సంతసింతు
నెన్నడో సౌఖ్య హృదియు ఫలించు ననియు
హృదయమందున ప్రేమముడి యిమిడియుంచి
అలస గమనంబుతో నడయాడుదానగ
నా శిరోభాగమాగుము కన్యా! క్షణమ్ము
దృష్టి మరలదు నిన్ను బంధింపనెంచి
నుంతపైనుండి దిగుము నీసోగకనుల
ముద్దుగొందును నిన్ను సొంపుగ బిగించి
కౌగలింతును రమ్ము శంకలను విడిచి;
హృదయసామ్రాజ్ఞిగా ప్రతిష్ఠింతు రమ్ము
చిలుకుదుము తేనెలిట చిరంజీవులమయి.





మనసు ఫౌండేషన్ పుస్తకాల పరిశీలనాపట్టిక

పుస్తకం సంఖ్య	TPLA124B105
పుస్తకం పేరు	గానమాధురి
తారీఖు	29/10/24
ముందు అట్ట	NO
వెనుక అట్ట	NO
మొత్తం పేజీలు	69
పెద్ద సైజు పేజీలు	NO
ఖాళీ పేజీలు	NO
లేని పేజీలు	NO
తయారు చేసినది	Rehana
పేజీలు విడదీసినది	Ruksana
స్కాన్ చేసినది	Ch.Ramya
పరీక్ష చేసినది	DAVEED
పేజీలు సరిచూసినది	
బైండింగు చేసినది	
ప్యాకింగు చేసినది	
పరిస్థితి	